# బడా బూర్జువావర్గం నాడు-నేడు

**గత** 7 దశాబ్దాలుగా, భారత బడాబూర్జువా వర్గ స్వభావంలో ప్రాథమికంగా మార్పుఏమీ లేదు. దళారీ, నిరంకుశాధికార పెట్టుబడిదారీ వర్గంగానే అది కొనసాగుతోంది.

'కార్పొరేటు ఇండియా' లేక 'ఇండియన్ ఇంక్.'గా పరివర్తన చెందామని బడాబూర్జువావర్గం ప్రకటించుకుంటున్నప్పటికీ, పెద్దకంపెనీల ఆస్తులలో అత్యధికం, అవిభాజ్య కుటుంబ ఆస్తిగా వున్నాయి. ఈ పెద్ద కంపెనీలు అత్యధిక కార్పొరేట్ల ఆస్తులను, అధిక ఆదాయాలను అదుపుచేస్తున్నాయి. 2016- 17 నాటి కంపెనీల జాబితాలో కుటుంబ ఆస్తులుగా నున్న కంపెనీలు-ఉమ్మడి ఆస్తులను, ఆదాయాలను వరుసగా 60, 55 శాతంగా కలిగివున్నాయి. 2016-17నాటి అగ్రశ్రేణిలోనున్న 20 వ్యాపార సముదాయాల ఆస్తులలో 84 శాతంగానూ, వారి ఆదాయాలలో 79 శాతంగానూ వున్నాయి.

అగ్రశ్రేణిలోనున్న బడా బూర్జువా కుటుంబాల ఆస్తులు క్రింది జాబితాలో చూడండి. గత 7 దశాబ్దాల కాలంలో అగ్రశ్రేణిలోనున్న 20 కుటుంబాల ఆస్తులు, ఆదాయాలు వెయ్యిరెట్లకు పైగా పెరిగాయి. అదే సమయంలో జిడిపి మరియు పారిశ్రామిక ఉత్పత్తి సూచీల అభివృద్ధిరేటు ఏనాడూ రెండంకెలకు చేరుకోలేదు.

1951 నాటి అగ్రశ్రేణి 20 బడాబూర్జువా కుటుంబాలలో కేవలం మూడు-టాటా, బిర్లా, మహీంద్రాలు-మాత్రమే 2017 నాటి అగ్రశ్రేణి జాబితాలోనూ వున్నాయి. ఈ మూడు మినహా, 2017 నాటి అగ్రశ్రేణి జాబితాలోనున్న వారంతా 1991 తర్వాత పైకెదిగిన వారే. వారిలో అంబానీ, భార్తీ, వేదాంత, అదానీ, జెఎస్‌డబ్ల్యు, ఓ.పి. జిందాల్, విప్రో, సన్‌ఫార్మా వున్నాయి. వీరిలో అత్యధికులు ప్రధానంగా ఆర్థికవ్యవస్థలో సేవారంగ పెరుగుదలను దృఢపరిచే సేవారంగంతో పెరిగినవారే.

గత 7 దశాబ్దాలుగా అగ్రశ్రేణి జాబితాలో మూడు బడాబూర్జువా కుటుంబాలైన టాటా, బిర్లా, మహీంద్రాలు కొనసాగటానికి వస్త్ర పరిశ్రమ, జౌళి పరిశ్రమ వంటి తమ పాత పరిశ్రమలను మూసి వేసి, అపుడే ఉద్భవిస్తున్న లేదా సన్‌రైజ్ పరిశ్రమలుగా చెప్పబడుతున్న ఆటోమొబైల్స్, సిమెంట్ తదితర రంగాలవైపు తమ పెట్టుబడులను మళ్ళిస్తూ రావటమే కారణం. విదేశీ పెట్టుబడి ఆధిపత్యం వహించే ఈ పరిశ్రమలలో భారత బడాబూర్జువా వర్గం, వారి దళారీలుగా అందులో కొనసాగు తున్నారు. (ఆధారం: బిజినెస్ స్టాండర్డ్, 16-8-17)

| **1951 ర్యాంకు** | **బిజినెస్ గ్రూప్** | | |
|---|---|---|---|
| 1 | టాటా | 11 | వాల్‌చంద్ |
| 2 | బిర్లా | 12 | తాపూర్ |
| 3 | మార్టిన్ బర్న్ | 13 | బన్గూర్ |
| 4 | సాహూ జైన్ | 14 | కాటవ్ |
| 5 | బర్డ్ హైగర్స్ | 15 | ఇంద్రసింగ్ |
| 6 | ఆంద్రీ యూల్ | 16 | శేషయీ |
| 7 | శ్రీరామ్ | 17 | రామకృష్ణ |
| 8 | మఫత్‌లాల్ | 18 | కిర్లోస్కర్ |
| 9 | కస్తూరిభాయ్ లాల్‌భాయ్ | 19 | మహీంద్ర |
| 10 | జె.కె. సింగానియా | 20 | షపూర్జీ |

| **1963-64 బిజినెస్ హౌస్** | **ఆస్తులు** | **ఆదాయాలు** |
|---|---|---|
| 1 టాటా | 418 | 325 |
| 2 బిర్లా | 293 | 290 |
| 3 మార్టిన్ బర్న్ | 150 | 109 |
| 4 బన్గూర్ | 78 | 65 |
| 5 ఏసిసి | 77 | 44 |
| 6 తాపూర్ | 72 | 71 |
| 7 సాహూజైన్ | 68 | 61 |
| 8 బర్డ్ హైల్‌గర్స్ | 60 | 58 |
| 9 జెకె సింగానియా | 59 | 54 |
| 10 సూరాజ్‌ముల్ నాగర్‌ముల్ | 57 | 45 |

| **2017 బిజినెస్ హౌస్** | **ఆస్తులు** | **ఆదాయాలు** |
|---|---|---|
| 1 టాటా | 5,96,537 | 6,22,921 |
| 2 ముకేష్ అంబానీ | 4,99,483 | 3,20,126 |
| 3 బిర్లా ఎ.వి. | 2,77,611 | 1,96,337 |
| 4 అనిల్ అంబాని | 2,18,372 | 7,73,55 |
| 5 భార్తీ | 1,86,887 | 9,96,63 |
| 6 వేదాంత | 1,57,752 | 8,06,10 |
| 7 హెచ్‌డిఎఫ్‌సి | 1,51,802 | 1,47,237 |
| 8 ఆదాని | 1,51,722 | 73,724 |
| 9 ఎల్&టి | 1,25,859 | 1,10,750 |
| 10 ఐసిఐసిఐ | 1,05,751 | 1,14,454 |